# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
7-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 105

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# కెసిఆర్ ఫామ్ హౌస్ '1000 ఎకరాలు'!

## సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

## రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు దీనిపైనే చర్చ



తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. నాగర్ కర్నూల్ జిల్లా మిడ్జిల్ లో కృతజ్ఞతా సభ జరిగింది. రేవంత్ రాజకీయాల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కృతజ్ఞతా సభ ఏర్పాటు చేశారు. రేవంత్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా కెసిఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఎర్రవెల్లిలో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ లో కెసిఆర్ ఉన్నారంటూ ఆరోపించారు. ఈ కామెంట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఫామ్ హౌస్ లోపల కారు వేసుకుని పావుగంట డ్రైవ్ చేసినా.. దాని సరిహద్దు గోడ దాటలేరు అంటూ అనేక రకాల ప్రచారాలు, వీడియోలు వైరల్ అవుతుంటాయి. అయితే రాజకీయంగా విమర్శలు ఎలా ఉన్నప్పటికీ.. చట్టబద్ధంగా, రికార్డుల ప్రకారం కెసిఆర్ ఫామ్ హౌస్ వైశాల్యం ఎంత? ఆయన ఎన్నికల అఫిడవిట్ లో ఏం పేర్కొన్నారు?

- మిగతా 2వ పేజీలో




# టీవీ ఛానళ్ల రేటింగ్స్ నిలిపివేత!

## కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం

## ఎంటర్టైన్మెంట్, సినిమా ఛానళ్లను సైతం

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయ టెలివిజన్, మీడియా రంగంలో తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారింది. దేశంలోని

- మిగతా 3వ పేజీలో

# ఉత్తమ్ కుమార్ రెడ్డికి బుర్ర ఉందా?!

కన్నేపల్లి పంప్ హౌస్‌ను ఆన్ చేయాలి

ప్రమాదం ఎదురైతే బాధ్యత కేసీఆర్ దే

పార్టీని రద్దు చేసుకోవడానికి రెడీ

మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సంచలన కామెంట్స్



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో పొలిటికల్ హై టెన్షన్ నెలకొంది. ఇప్పటివరకు అప్పుల భారంపై అధికార విపక్ష గట్టి ఫైట్ నెలకొంది. ఇప్పుడు కన్నేపల్లి పంపు హౌస్ అంశంపై తీవ్ర వివాదం రేగింది. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రుల తీరుపై గులాబీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా ఈ అంశంపై మాట్లాడారు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పంపు హౌస్ ఆన్ చేయడం పై ప్రభుత్వం కావాలనే కాలయాపన



# బండి సంజయ్‌కు ప్రమోషన్!

## బిజెపి జాతీయ కార్యవర్గంలోకి..

## కేంద్రమంత్రి కొనసాగింపుతో పాటు పార్టీలో కీలక స్థానం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కేంద్రమంత్రి బండి సంజయ్ కు ప్రమోషన్ ఖాయమా? ఆయనకు జాతీయ కార్యవర్గంలో చోటు దక్కనుందా? నితిన్ నబీన్ టీం లో సంజయ్ పనిచేయనున్నారా? అంటే అవుననే

- మిగతా 3వ పేజీలో

# జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు

ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు

టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి

మూడింతలు పెంచిన సిబ్బంది...

ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

3లో



2లో

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

తారామతి బారాదరి, దుర్గం చెరువుల అభివృద్ధి


మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌ల ఆధునికీకరణ

ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు

పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,జూలై6(ఆర్ఎన్ఎ): తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక





# మూడు లక్షల కొత్త పింఛన్లు!

## తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం

## అనర్హులను తొలగించి అర్హులకు ఛాన్స్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్త పింఛన్లు అందించేందుకు

2లో

# కాళేశ్వరంను కూళేశ్వరం చేసింది ఎవరు?

లక్ష కోట్లు పెట్టి ప్రజల సొమ్ము దుబారా చేశారు

కాళేశ్వరంపై కెటిఆర్ డ్రామాలు కట్టిపెడితే మంచిది

బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క

# చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం

అయోధ్య ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్

# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ

గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్

ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా

2లో







# కెసిఆర్ ఫామ్ హౌస్ '1000 ఎకరాలు'!

(మొదటి పేజీ తరువాయి)

అనేది ఇప్పుడు హాట్ టాపిక్. ఏకంగా సీఎం రేవంత్ 1000 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ హౌస్ ఉంటుందని చేసిన ప్రకటన పొలిటికల్ వర్గాల్లో ప్రకంపనలు రేపుతోంది.

**ఎన్నికల ఆఫిడవిట్ లో..**

కెసిఆర్ ప్రజాక్షేత్రంలో ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తూ వస్తున్నారు. ఎన్నికల అఫీడవిట్ లో తప్పకుండా తన ఆస్తుల వివరాలను వెల్లడించాలి. కానీ కెసిఆర్ పేరుతో కానీ.. ఆయన సతీమణి శోభా పేరుతో కానీ.. వ్యక్తిగతంగా ఎలాంటి వ్యవసాయ భూములు లేవని పేర్కొన్నారు. అయితే హిందూ అవిభక్త కుటుంబం పేరుతో సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం ఎర్రవెల్లి గ్రామంలో ఉమ్మడి కుటుంబ ఆస్తిగా.. వ్యవసాయ భూములు ఉన్నట్లు రికార్డుల్లో చూపించారు. ఈ అఫిడవిట్ ప్రకారం కెసిఆర్ కుటుంబానికి ఎర్రవెల్లి పరిధిలో సుమారు 53.30 ఎకరాల సాగు భూమి.. మరో 9.36 ఎకరాల వ్యవసాయేతర భూమి కలిపి.. మొత్తంగా దాదాపు 62.66 ఎకరాల భూమి చట్టబద్ధంగా రిజిస్ట్రాయి ఉంది. దీని విలువ మార్కెట్ ప్రకారం 15 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని తన అఫిడవిట్ లో పేర్కొన్నారు.

**అప్పట్లో అలా ప్రచారం..**

కెసిఆర్ ఫామ్ హౌస్ అనేది నిత్యం చర్చల్లోకి వచ్చేదే. 2017లో కేసీఆర్ ఎక్కడ ఆయుధ చండీయాగం





చేపట్టారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ విస్తీర్ణం 120 ఎకరాల వరకు ఉంటుందన్న ప్రచారం జరిగింది. 2021-22 సమయంలో కెసిఆర్ స్వయంగా తాను 150 ఎకరాల్లో వరి, అల్లం పంటలు పండిస్తున్నట్లు ప్రకటించడం హాట్ టాపిక్ అయింది. కెసిఆర్ ఫామ్ హౌస్ చుట్టుపక్కల ఉన్న వందలాది ఎకరాల భూములు కూడా పరోక్షంగా వారి నియంత్రణలోనే ఉన్నాయనేది కాంగ్రెస్ నాయకుల ప్రధాన ఆరోపణ. అందులో అసైన్డ్ భూములు, ఇనాం భూములను గత పదేళ్ల కాలంలో.. గులాబీ పార్టీ నేతలు, కెసిఆర్ బంధువులు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేవలం కేసీఆర్ ఫామ్ హౌస్ నిర్వహణ కోసమే.. ఆ చుట్టుపక్కల భారీగా సెక్యూరిటీ జోన్లను, క్లోజ్డ్ కాంపౌండ్ వాల్స్ ను ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తుంటారు. అయితే రికార్డుల ప్రకారం ఉన్న 62 ఎకరాల కంటే ఎక్కువగానే అక్కడ ఉన్నట్లు స్థానికులు సైతం చెబుతుంటారు. అయితే ఎక్కువ భూమి ఉంటే తప్పేంటి అని గులాబీ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కెసిఆర్ కు వ్యవసాయం అంటే ఇష్టమని.. భూమి కొనుగోలు చేసి సాగు చేస్తే వచ్చిన నొప్పి ఏంటని ప్రశ్నించిన వారు ఉన్నారు. ఏది ఏమైనా కెసిఆర్ ఫామ్ హౌస్ చుట్టూ ఇప్పుడు రాష్ట్రంలో చర్చ జరుగుతుండడం విశేషం.

## ఉత్తమ్ కుమార్ రెడ్డికి బుర్ర ఉందా?!

చేస్తుందని.. నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. అంతటితో ఆగకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తిగత కామెంట్లకు దిగారు జగదీశ్వర్ రెడ్డి.

**ఇరుపక్షాల వాదనలు..**

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి.. మోటార్ల ద్వారా నీటిని తరలించే క్రమంలో కావాలనే రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తోందని గులాబీ పార్టీ ఆరోపిస్తోంది. అయితే కాళేశ్వరం నిర్మాణంలో గులాబీ పార్టీ అవినీతికి పాల్పడిందని.. సాంకేతిక సమస్యలు మూలంగానే కన్నేపల్లి పంప్ హౌస్ ఆన్ చేయడం లేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కెసిఆర్ కు ఖ్యాతి దక్కకుండా చేయకుండా జరుగుతున్న కుట్రగా భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఈ క్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉత్తంకుమార్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉత్తంకుమార్ రెడ్డి బుర్ర ఎక్కడ ఉందో కూడా తెలియదు అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. కన్నేపల్లి పంప్ హౌస్ ను వెంటనే ఆన్ చేయాలని.. ఒకవేళ ఆన్ చేసినప్పుడు ఎలాంటి ప్రమాదం జరిగినా దానికి కెసిఆర్, కేటీఆర్ బాధ్యత వహిస్తారని స్పష్టం చేశారు.

**కేటీఆర్ బృందం పర్యటన..**

కన్నేపల్లి పంప్ హౌస్ విషయంపై భారత రాష్ట్ర సమితి సీరియస్ గా తీసుకుంది. కేటీఆర్ బృందం ఆ ప్రాంతంలో పర్యటించాలని చూస్తోంది. ఈ క్రమంలో అధికార పక్షం వర్సెస్ ప్రతిపక్షం అన్నట్టు పరిస్థితి మారింది. ఇరుపక్షాల మధ్య సవాళ్ల పర్వం నడుస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వానికి చేతనైతే వెంటనే పంపు లను, మోటార్లను ఆన్ చేయాలని మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. ఒకవేళ ప్రభుత్వం చెబుతున్నట్టు సాంకేతిక సమస్యలు ఎదురైతే దానికి కెసిఆర్, కేటీఆర్ బాధ్యత తీసుకుంటారని స్పష్టం చేశారు. అలా జరిగితే తమ భారత రాష్ట్ర సమితి పార్టీని రద్దు చేసుకుంటామని కూడా వ్యాఖ్యానించారు. దీంతో ఈ విషయంపై కాంగ్రెస్ పై ఒక రకమైన భారం పడింది. ధీటుగా సమాధానం చెప్పలేకపోతే ఆ పార్టీ డిఫెన్స్ లో పడటం ఖాయం.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు.గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.

## కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?



మహబూబాబాద్: కాళేశ్వరం పేరుతో కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తీరుపై పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప... ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు.పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా.. అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవితాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో నీటి పారుదల శాఖను నాశనం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు ఏది ముట్టుకుంటే అది నాశనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుల లాభం కోసం కాళేశ్వరం కట్టారు తప్ప.. తెలంగాణ ప్రజల కోసం కాదని చెప్పుకొచ్చారు. కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆ ప్రాజెక్టులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది వాళ్ల హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు దగ్గరకు పోయి ప్రాణహిత పంపు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ వల్లే కాళేశ్వరం నీళ్లు ఉపయోగించలేక పోతున్నామని అన్నారు. నాసిరక నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు ఉపయోగించలేక పోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ తప్పుగా ఉందని అధికారులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ఇలానే కొనసాగిస్తే ప్రమాదమని అంతర్జాతీయ, జాతీయ నీటి నిపుణులు నివేదిక ఇచ్చారని అన్నారు. కేటీఆర్ కన్నా ఎన్డీఎస్ఏ అధికారులకు నాలెడ్జ్ ఎక్కువగా ఉందని తాను అనుకుంటున్నానని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు స్టోరేజ్ చేసినప్పుడు కూలిపోతే కింద ఉన్న 40 ఊర్లు, భద్రాచలం కొట్టుకుపోతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టకుండా తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. లేకపోతే ఎప్పుడో ఉత్తర తెలంగాణ సస్యశామలం అయ్యేదని వివరించారు. తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసింది కాక ఇప్పుడు ఎదురుదాడి విమర్శలు చేయడంపై మంత్రుఇ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మూడు లక్షల కొత్త పింఛన్లు!



నిర్ణయించింది. అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు దాటుతోంది. ఈ తరుణంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టింది. ఇప్పటికే పింఛన్ల అక్రమాలపై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ పింఛన్లను అడ్డుకట్ట వేసింది. సంక్షేమ పథకాలు దుర్వినియోగం కాకూడదనే సంకల్పంతో అధికార యంత్రాంగం తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం లక్ష మందికి పైగా అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు గుర్తించింది. మరణించిన వారి పేరుతో కూడా పింఛన్లు అందుకుంటున్నట్లు ఈ విచారణలో తేలింది. అందుకే పింఛన్ల పేరుతో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని భావిస్తోంది. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తోంది. లబ్ధిదారులు అసలు బతికే ఉన్నారా? లేదా? అని నిర్ధారించే లైఫ్ అథెంటికేషన్ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరి చేసింది. ఈ డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా దొంగ పింఛన్ల దందా పూర్తిగా బయటపడుతోంది. చనిపోయిన వారి పేరుతో పింఛన్లు పొందడానికి గుర్తించి వాటిని రద్దు చేస్తోంది ప్రభుత్వం.

**లక్షకు పైగా అనర్హులు..**

రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా అనర్హుల పింఛన్లను ఏరివేసేందుకు రంగం సిద్ధం చేసింది. ఇలా తొలగిస్తున్న వారి పింఛన్ల స్థానంలో కొత్త వారికి అందించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. యాళ్ల తరబడి దరఖాస్తు చేసుకుని.. ఎదురుచూస్తున్న నిజమైన లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల మంది అర్హులను గుర్తించేందుకు గ్రామ/ వార్డు స్థాయిలో అధికారులు ఇప్పటికే సర్వే ప్రక్రియను ముమ్మరం చేశారు. దీనికి అదనంగా తాజాగా గుర్తించిన ఒక లక్ష మంది ఆనర్హుల స్థానంలో.. కొత్తవారికి అందించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు, నిధుల సర్దుబాటుపై రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటికే పూర్తిస్థాయి కసరత్తును పూర్తి చేసింది.


**పేదలకు ఆర్థిక భరోసా..**

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రాష్ట్రంలో దాదాపు 3 లక్షల మంది పేదలకు ఆర్థిక భద్రత లభించనుంది. కొత్తగా పెన్షన్లు అందబోతుండడంతో యాళ్ల తరబడి కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులకు సరికొత్త ఆశలు చిగురించాయి. ప్రభుత్వ నిర్ణయంతో వీరికి భారీ ఊరట దక్కనుంది. ప్రస్తుతం దరఖాస్తు ప్రక్రియ జరుగుతుండడంతో.. పారదర్శకంగా.. పింఛన్ల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు.

## చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం



అయోధ్య,జూలై: అయోధ్య విరాళాల చోరీ ఘటన నేపథ్యంలో శ్రీ రామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియమితులయ్యారు. చంపత్ రాయ్ రాజీనామాను ఆమోదించిన ట్రస్టు.. ఆయన స్థానంలో తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్ని ట్రస్టు కోశాధికారి గోవింద్ గిరి మీడియాకు వెల్లడించారు. అయోధ్య విరాళాల చోరీ వ్యవహారం వెలుగులోకి రావడంతో నైతిక బాధ్యత వహిస్తూ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం నుంచి దాదాపు 3 గంటలకు పైగా కొనసాగిన ఈ సమావేశానికి ట్రస్ట్ ఛైర్మన్ నృత్యగోపాల్ దాస్‌తో పాటు తొమ్మిది మంది శాశ్వత సభ్యుల్లో ఏడుగురు హాజరు కాగా.. చంపత్ రాయ్, మిశ్రా మాత్రం హాజరు కాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.ఈ సమావేశం అనంతరం గోవింద్ గిరి మాట్లాడుతూ.. ఆలయంలో చోరీకి గురయ్యాయని చెబుతున్న విలువైన వస్తువులన్నింటినీ ప్రదర్శిస్తామన్నారు. చంపత్ రాయ్‌ను సమర్థిస్తూ.. తన దృష్టిలో ఆయన నిష్కళంకుడు అన్నారు. ఆలయ ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగాన్ని ప్రశంసించారు. విరాళాల చోరీకి పాల్పడిన దోషులకు కఠిన శిక్ష పడాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. సనాతనంపై ఆకస్మికంగా ప్రేమను ప్రదర్శిస్తున్న వారు హిందువులను విభజించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాగే, ఈ కేసులో దోషులుగా తేలిన వారికి తగిన శిక్షలు ఉంటాయని తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కృష్ణమోహన్ తెలిపారు. ఈ ఘటనతో తమ ప్రతిష్ఠ దెబ్బతిందన్న ఆయన.. ట్రస్టీలందరూ భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, ట్రస్టు లక్ష్యాలకు అనుగుణంగా విరాళాలను సమర్థంగా నిర్వహించేలా కృషిచేస్తారని తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అనేక మంది నాయకులకు రాజకీయంగా ఎదిగే అవకాశాలను కల్పించింది. ఈ పార్టీ నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రమే కాకుండా లోక్‌సభ స్పీకర్ కేంద్ర మంత్రులు గవర్నర్లు ముఖ్యమంత్రులువంటి కీలక పదవులను కూడా పలువురు నాయకులు అధిరోహించారు. అందుకే ప్రాంతీయ పార్టీల్లో టీడీపీకి ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉందని రాజకీయ వర్గాలు భావిస్తుంటాయి.2024 ఎన్నికల్లో పార్టీ పెద్ద ఎత్తున యువ నాయకులకు, కొత్త ముఖాలకు అవకాశం కల్పించింది. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారు, పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడిన నాయకులు కూడా ఈసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. వీరిలో చాలామంది ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ నియోజకవర్గాల్లో చురుకుగా పనిచేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే మరికొందరు మాత్రం ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ప్రజలకు దూరమవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం తమ పార్టీ ఎమ్మెల్యేల పనితీరును సమగ్రంగా సమీక్షిస్తున్నట్లు సమాచారం. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పురోగతి, ప్రజల సమస్యలపై స్పందన, పార్టీ కార్యకర్తలతో సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ప్రత్యేకంగా నివేదికలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. టెలికాన్ఫరెన్స్‌లు, సమీక్షా సమావేశాలు, ప్రత్యక్ష చర్చల ద్వారా ఎమ్మెల్యేలకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు కూడా అందిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.అయితే అన్ని సూచనలు ఇచ్చినా కొందరు ఎమ్మెల్యేల పనితీరులో ఆశించిన మార్పు కనిపించడం లేదని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వివిధ వర్గాల నుంచి వచ్చిన నివేదికలు, క్షేత్రస్థాయి సమాచారం, పార్టీ అంతర్గత పరిశీలన ఆధారంగా కొంతమంది ప్రజాప్రతినిధులపై అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా ఇకపై క్రమశిక్షణ చర్యలపై కూడా దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక పెన్షన్ కార్యక్రమానికి ప్రజల్లో మంచి స్పందన లభిస్తోంది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా వివిధ వర్గాలకు భారీ మొత్తంలో పెన్షన్లు అందిస్తున్న నేపథ్యంలో, వాటి పంపిణీ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు స్వయంగా పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం కోరుతున్నట్లు సమాచారం. కానీ కొందరు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ముఖ్యంగా తొలిసారి గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు తగ్గడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు వివరించకపోవడం వంటి అంశాలను పార్టీ సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. అవసరమైతే ఆయా నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని కూడా ప్రోత్సహించే ఆలోచనలో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.ఉత్తరాంధ్ర, గోదావరి , కోస్తా ఆంధ్ర , రాయలసీమ ( ప్రాంతాల్లోని కొన్ని నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి

## 2029 నయా పాలసీతో టీడీపీ

పెట్టినట్లు సమాచారం. ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేసే నాయకులకే భవిష్యత్తులో ప్రాధాన్యం ఉంటుందనే సంకేతాలను పార్టీ అధిష్ఠానం ఇస్తోందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

రెండు ఎమ్మెల్సీలు ఎవరికి

ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలవ్వబోతోంది. ఈ నెలలో గవర్నర్ నామినేటెడ్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. ఈ నెల 28తో శాసనమండలికి గవర్నర్ కోటాలో ఎన్నికైన శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జాకియా ఖానం, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు పదవీకాలం పూర్తవుతోంది. ఈ రెండు పదవుల భర్తీపై టీడీపీ అధిష్ఠానం ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ పదవులు ఎవరెవరికి ఇవ్వాలనే అంశంపై కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ పదవుల రేసులో టీడీపీ నుంచి పలువురి పేర్లు తెరపైకి వస్తున్నాయి.గవర్నర్ నామినేటెడ్ కోటాలో ఖాళీ అవుతున్న రెండు ఎమ్మెల్సీ పదవుల్లో ఒకదానికి టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరో పదవి రాయలసీమకు కేటాయిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఇటీవల ఈ ఇద్దరు నేతలు రాజ్యసభ ఎంపీ పదవులు ఆశించారు.. కానీ కొన్ని సామాజిక సమీకరణాలు, రాజకీయపరమైన అంశాలతో అవకాశం దక్కలేదు. అందుకే వీరిద్దరికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరితో పాటుగా మరికొన్ని పేర్లు వినిపిస్తున్నా.. అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందనే ఆసక్తికరంగా మారింది.టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య రెండుసార్లు రాజ్యసభకు వెళ్లాలని ఆశపడ్డారు. పార్టీ అధిష్టానం కూడా ఆయన పేరును పరిశీలించింది.. కానీ చివరి నిమిషంలో ఆయనకు అవకాశం దక్కలేదు. ఇప్పుడు ఆయన్ను గవర్నర్ కోటాలో శాసనమండలికి పంపించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెండో స్థానానికి రాయలసీమకు చెందిన మరో నేత పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఆయన కూడా రాజ్యసభ ఎంపీ పదవి కోసం ప్రయత్నాలు చేశారు.. కానీ అవకాశం దక్కలేదు. అందుకే ఆయన పేరును కూడా పరిశీలిస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఒకవేళ ఆయనకు ఛాన్స్ రాకపోతే రాయలసీమకు చెందిన బీసీ నేతల్లో ఒకరికి పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు.వీరిద్దరు మాత్రమే కాదు.. ఎన్నికల తర్వాత నుంచి ఎమ్మెల్సీ పదవుల రేసులో మరికొందరు నేతలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా, మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే పిఠాపురం వర్మ, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌లు కూడా పదువులు ఆశిస్తున్నారు. వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని రెండేళ్లుగా ప్రచారం జరుగుతోంది.. కానీ ఆయనకు ఇప్పటి వరకు పదవి దక్కలేదు. వంగవీటి రాధాకు గవర్నర్ నామినేటెడ్ కోటాలో పదవి వస్తుందని కొంతమంది సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. ఇక మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యేలు వర్మ, కొమ్మాలపాటి శ్రీధర్‌లు గత ఎన్నికల్లో టికెట్ ఆశించినా దక్కలేదు.. దీంతో వీరు కూడా ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్నారు. మరి టీడీపీ అధిష్టానం ఎవరికి ఛాన్స్ ఇస్తుందన్నది చూడాలి.

## అన్వేషణే అభద్రతకు మూలమా?

**మానవ పరిణామ క్రమంలో, నాగరికత సాధించిన ప్రగతి ప్రయాణంలో మనిషి పుట్టినప్పటి నుంచి తుది శ్వాస విడిచే వరకూ నిరంతరాయంగా సాగించే ఏకైక అన్వేషణ భద్రత. శైశవదశలో మాతృమూర్తి ఒడిలో లభించే రక్షణ నుంచి ప్రారంభమయ్యే ఈ అన్వేషణ, వయసుతో పాటు రూపాంతరం చెందుతూనే ఉంటుంది. యుక్తవయసులో స్నేహానుబంధాలు, ప్రణయ బంధాలలో భద్రతను వెతుక్కునే మనసు, మధ్యవయసు వచ్చేసరికి ఆర్థిక స్థిరత్వం, ఆస్తుల గడన, ఉద్యోగ భద్రత వైపు పరుగులు తీస్తుంది. ఇక చరమాంకంలో సంతానం అండదండలు, క్షీణిస్తున్న ఆరోగ్యం చుట్టూ రక్షణ వలయాలను నిర్మించుకోవడానికి తపనపడుతుంది.**

అయితే ఇక్కడో విచిత్రమైన, అత్యంత నిగూఢమైన జీవన వైరుధ్యం దాగి ఉంది. మానవుడు ఎంతగా శ్రమించినా, ఎన్ని రక్షణ కవచాలు ఏర్పాటు చేసుకున్నా, ఆర్థికంగా ఎంతటి ఉన్నత శిఖరాలను అధిరోహించినా జీవితంలో ఏనాడూ సంపూర్ణ భద్రత లభించదు. ఈ నిరంతర ఆందోళన, అభద్రతా భావనల వెనుక ఉన్న మానసిక, సామాజిక కోణాలను విశ్లేషించే ప్రయత్నమే ఈ కథనం.సమకాలీన సమాజంలో భద్రత అనేది మనిషి తన మనసు నిశ్చలత కోసం సృష్టించుకున్న ఒక అద్భుతమైన కల్పన లేదా భ్రమ మాత్రమేనని మేధావులు స్పష్టం చేస్తున్నారు. సృష్టి నియమాలలో మార్పు ఒక్కటే శాశ్వతమైనది. ప్రకృతే నిరంతర పరివర్తనశీలమైనప్పుడు, నిరంతరం అస్థిరంగా ఉండే ఈ లోకంలో శాశ్వత స్థిరత్వాన్ని ఆశించడమే మానవుడు చేసే ప్రాథమిక పొరపాటు. నేటి కార్పొరేట్ యుగంలో అత్యున్నత ఉద్యోగం శాశ్వతమని భావించి విర్రవీగే వ్యక్తికి, మరుసటి రోజే లే-ఆఫ్‌లు లేదా ఉద్వాసన పత్రం ఎదురవుతోంది. ప్రాణప్రదంగా భావించే మానవ సంబంధాలు కాలగమనంలో రూపాంతరం చెందుతున్నాయి, మనుషులు మారిపోతున్నారు, దూరమవుతున్నారు లేదా అనంత వాయువుల్లో కలిసిపోతున్నారు. వజ్రసమానమైన ఆరోగ్యం మనసొంతమని గర్వపడే తరుణంలో, ఒక్క వైద్య పరీక్షల నివేదిక (మెడికల్ రిపోర్ట్) జీవితాన్నే తలకిందులు చేస్తోంది. అయినప్పటికీ మానవ మేధస్సు విశ్రమించదు, మళ్లీ సరికొత్త రక్షణ వలయాల నిర్మాణానికి నడుం బిగిస్తుంది. ఎందుకంటే, అనిశ్చితితో కూడిన జీవితాన్ని నేరుగా ఎదుర్కొనే సాహసం, మానసిక పరిణతి సగటు మనిషికి లోపించడమే దీనికి ప్రధాన కారణం.భౌతిక భద్రత విషయానికి వస్తే నివాస గృహం, ఆర్థిక వనరులు, ఆహార సరఫరా వంటివి జీవన ప్రమాణాలకు కొంతవరకు అవసరమనే వాదనను అంగీకరించవచ్చు. కానీ, మానసిక భద్రత అనేది సంపూర్ణంగా భిన్నమైన, క్లిష్టమైన అంశం. నా జీవితం ఎల్లప్పుడూ సంతోషంగా సాగిపోతుంది,నా అనుబంధాలు ఎన్నటికీ చెక్కుచెదరవు,నా ఆలోచనలు, సిద్ధాంతాలు ఎల్లప్పుడూ సరైనవే అనే స్థిరమైన నమ్మకాలు మనిషి తన అంతరంగంలో నిర్మించుకునే రక్షణ దుర్గాలు. ఈ కృత్రిమ కవచాల వెనుక దాక్కోవడం వల్ల తాత్కాలికంగా ఉపశమనం లభించినప్పటికీ, కఠినమైన వాస్తవికత సవాలు విసిరినప్పుడు ఆ నమ్మకాలన్నీ పేకమేడల్లా కూలిపోవడం ఖాయం.

ప్రఖ్యాత అంతర్జాతీయ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి బోధనల ప్రకారం మానవ మనసు నిరంతరం భద్రతను, స్థిరత్వాన్ని ఆకాంక్షిస్తుంది. కానీ సజీవమైన జీవితం నిరంతర అనిశ్చితితో ప్రవహిస్తుంది. ఈ అంతర్గత కోరికకు, బాహ్య వాస్తవికతకు మధ్య జరిగే నిరంతర ఘర్షణే మానవాళి సమస్త దుఃఖానికి, ఆందోళనకు మూలకారణం.మనం భద్రత కోసం బాహ్య ప్రపంచంలో అన్వేషించే ప్రతిసారీ, వాస్తవానికి అనిశ్చితి అనే సత్యం నుండి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నట్లే లెక్క. అయితే, అద్దంలో నీడను వదిలించుకోలేనట్లు, జీవితంలో అంతర్భాగమైన అనిశ్చితిని మనం నివారించలేము.

ఇక్కడ ఒక విరుద్ధమైన సామాజిక సత్యం బహిర్గతమవుతోంది. మనం భద్రత కోసం ఎంత తీవ్రంగా శ్రమిస్తామో, అంత ఎక్కువగా అభద్రతా భావం మనల్ని వెంటాడుతుంది. ఈ నిరంతర వెతుకులాటలోనే నాకు రక్షణ లేదు అనే అంతర్గత భయం నిగూఢంగా దాగి ఉంది. ఈ భయమే మనిషిని సంపదపై, సామాజిక హోదాపై, బంధాలపై, సంకుచిత నమ్మకాలపై అతిగా ఆధారపడేలా చేస్తుంది. వస్తువులను లేదా మనుషులను ఎంత గట్టిగా పట్టుకుంటే, వాటిని ఎక్కడ పోగొట్టుకుంటామో అనే ఆందోళన అంత తీవ్రంగా మానసిక ప్రశాంతతను హరిస్తుంది. ఇదొక ముగింపు లేని దుశ్చక్రం.నేటి ఆధునిక డిజిటల్ సమాజంలో ఈ దుశ్చక్రం మరింత వికృతంగా రూపుదాల్చింది. సోషల్ మీడియా వేదికలపై ఇతరుల కృత్రిమ జీవనశైలితో మన యథార్థ జీవితాలను పోల్చుకుంటూ యువత తీవ్రమైన అభద్రతకు లోనవుతున్నారు. ఉపాధి రంగంలో నెలకొన్న



తీవ్రమైన పోటీ, ఆర్థిక వ్యవస్థలో వస్తున్న ఒడిదొడుకులు ఉద్యోగులను నిరంతర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. పరస్పర నమ్మకం సన్నగిల్లిన బంధాలలో అనుమానాలు పెనుభూతాలై కాటు వేస్తున్నాయి. ఇవన్నీ ఒక రకమైన సురక్షితత్వాన్ని సాధించడం కోసం చేసే ప్రయత్నాలే అయినప్పటికీ, వాటి అంతిమ పర్యవసానం మాత్రం మరింత అభద్రతను, మానసిక క్షోభను మిగులుస్తుండటం గమనార్హం.అయితే, ఈ విశ్లేషణ నిరాశావాదాన్ని నూరిపోయడం లేదు. వాస్తవానికి, జీవితం అసురక్షితమైనదనే సత్యాన్ని లోతుగా, తార్కికంగా అర్థం చేసుకోవడంలోనే నిజమైన విముక్తి, స్వేచ్ఛ దాగి ఉన్నాయి. ఎప్పుడైతే మనం బాహ్య విషయాలలో శాశ్వతత్వాన్ని వెతకడం స్వస్తి చెప్తామో, అప్పుడు ప్రతి వర్తమాన క్షణాన్ని పరిపూర్ణంగా అనుభవించే జీవన నైపుణ్యం మనకు లభిస్తుంది. మార్పును వినాశకరమైన శత్రువుగా కాకుండా, ప్రకృతి యొక్క సహజ ప్రక్రియగా స్వీకరించగలిగినప్పుడు, భయం స్థానంలో ప్రశాంతమైన అవగాహన చోటుచేసుకుంటుంది.భారతీయ తాత్విక చింతనలో, ముఖ్యంగా బౌద్ధ తత్వశాస్త్రంలో ప్రస్తావించిన అనిత్యత సిద్ధాంతం ఇదే విషయాన్ని నొక్కిచెబుతోంది. ఈ సృష్టిలో ఏదీ శాశ్వతం కాదు, అంతా పరిణామ క్రమం. ఈ పరమసత్యాన్ని ఎదిరించి నిలబడటం కంటే, దానిని సహజంగా అంగీకరించడం వల్లనే మానసిక ప్రశాంతత లభిస్తుంది. బాహ్య ప్రపంచంలో భద్రత అనే మరీచిక కోసం పరుగు తీయడం ఆపి, అనిశ్చితితో సహజీవనం చేయడం అలవాటు చేసుకున్నప్పుడు, జీవితం పట్ల ఒక పరిణతి చెందిన దృక్పథం ఏర్పడుతుంది.

ఆధునిక మనస్తత్వ శాస్త్ర పరిశోధనలు సైతం ఈ తత్వశాస్త్రాన్ని బలపరుస్తున్నాయి. బాహ్య పరిస్థితులపై అతిగా నియంత్రణ సాధించాలని, పరిపూర్ణ భద్రత కావాలని కోరుకునే వ్యక్తుల్లో తీవ్రమైన ఆందోళన రుగ్మతలు ,డిప్రెషన్ వంటి రుగ్మతలు ఎక్కువగా తలెత్తుతున్నాయని క్లినికల్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి భిన్నంగా, జీవితంలోని అనిశ్చితిని, అకస్మాత్తుగా వచ్చే మార్పులను సహజంగా స్వీకరించగలిగే మానసిక వెసులుబాటు ఉన్నవారు అత్యుత్తమ మానసిక ఆరోగ్యంతో, ఆనందంగా జీవిస్తున్నట్లు తేలింది. అనగా, రక్షణ కవచాల వెనుక దాక్కోవడం మానసిక బలహీనత అయితే అనిశ్చితిని ధైర్యంగా ఆహ్వానించడమే నిజమైన మానసిక దృఢత్వం .అంతిమంగా విశ్లేషిస్తే భద్రత అనేది మార్కెట్లో దొరికే వస్తువో, బ్యాంకు లాకర్లలో దాచుకునే సంపదో కాదు, అది మానవుడు తన అంతరంగంలో పెంపొందించుకోవాల్సిన ఒక ఉన్నతమైన అవగాహన. బాహ్య పరిస్థితులు ఎల్లప్పుడూ మారుతూనే ఉంటాయి, వాటిని శాసించే శక్తి ఏ మానవుడికీ లేదు. ఈ జగత్ సూత్రాన్ని గ్రహించి, అనిశ్చితితో శాంతియుతంగా జీవించడం నేర్చుకున్నప్పుడే సంపూర్ణ మానసిక స్థిరత్వం సాధ్యమవుతుంది. భద్రత కోసం అంధకారంలో పరుగు తీయడం ఆపి, జీవితాన్ని ఉన్నదున్నట్లుగా ఆలింగనం చేసుకోవడమే మానవుడికి అసలైన రక్షణ. ఇదొక మేధోపరమైన వైరుధ్యంగా అనిపించినప్పటికీ, ఇదే నిత్యజీవిత సత్యం!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## విజయనగరంలో రియల్ జోరు...


భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. మరి కొద్ది రోజుల్లోనే ప్రారంభోత్సవంతో జాతికి అంకితం చేయనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పనులన్నీ పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి ముస్తాబయింది. ఉత్తరాంధ్ర తలరాతను మార్చబోతోంది ఈ విమానాశ్రయం. అయితే ఎయిర్పోర్ట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. విజయనగరం జిల్లా సరిహద్దులతోపాటు భోగాపురం చుట్టుపక్కల పది కిలోమీటర్ల పరిధిలో భూములతో పాటు ఇళ్ల స్థలాలు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టేందుకు భారీగా ముందుకు వస్తున్నారు.సాధారణంగా వెంచర్లలో ప్లాట్లు విక్రయిస్తుంటారు. కానీ భోగాపురంలో ఓపెన్ ప్లాట్ల వెంచర్ల స్థానంలో.. సరికొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కమర్షియల్ విల్లా ప్రాజెక్టులు, లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు వెలుస్తున్నాయి. ఎయిర్పోర్ట్ కారిడార్ ఆనుకొని ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా.. వందల ఎకరాల్లో ఆధునిక టౌన్షిప్ ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. విమానాశ్రయ కార్యకలాపాలు ప్రారంభమైతే.. ఈ ప్రాంతం ఒక పెద్ద ఎకానమిక్ హబ్ గా మారనుంది. ప్రధానంగా ప్రీమియం నివాస గృహాలకు, కమర్షియల్ స్పేస్ కు డిమాండ్ విపరీతంగా పెరిగింది.ఉత్తరాంధ్రలో వలసలు ఎక్కువ. ఆపై చదువుకున్న వారు సైతం విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో స్థిరపడిన వారు ఉన్నారు. అటువంటి వారంతా భోగాపురం పరిసర ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే ఉన్నత రంగాల్లో స్థిరపడిన వారు మాత్రం కమర్షియల్ విల్లాలు, లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. ప్లాట్ లతోపాటు వెళ్లాలని ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. తమ సొంత గడ్డపై అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం పక్కనే స్థిరాస్తి కలిగి ఉండడాన్ని గొప్పగా భావిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ధర పెరుగుతుందన్న ఆశతో ఎక్కువ మంది కొనుగోలు చేస్తున్నారు.ఒక్క భోగాపురం మాత్రమే కాదు విజయనగరం జిల్లాలోని రెండు మూడు నియోజకవర్గాలతో పాటు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం లో సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంటుంది భోగాపురం విమానాశ్రయ నిర్మాణంతో. భూములతో పాటు ఇళ్ల స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు కూడా భారీగా జరుగుతున్నాయి. ఉత్తరాంధ్రలోని ఉమ్మడి మూడు జిల్లాలకు ప్రధాన కేంద్రంగా మారనుంది భోగాపురం. భవిష్యత్తులో భోగాపురం ఒక నగరంగా అవతరించనుంది. వారం వారం ఇక్కడి చదరపు గజం ధరలు మారుతుండడంతో స్థానిక రైతులు, భూ యజమానులకు ఊహించని రీతిలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 7-7-2026


# కార్మికుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ ఏరియాలో సతీష్ కుమార్ కార్మికుడు పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గర పని చేసేవాడు, కార్మికుడు సతీష్ కుమార్ కి గత నెల మార్చి నెల వేతనం మొత్తం 20,000/- వేల రూపాయలు సతీష్ కుమార్ కు రావాల్సి ఉండగా పెయింటింగ్ కాంటాక్ట్ నిర్లక్ష్యం చేస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవాడు, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన



అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గరికి వెళ్లి పెయింటింగ్ కార్మికుడు సతీష్ కుమార్ కు రావాల్సిన వేతనం మొత్తం 20,000/- రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.



# ఓటు భద్రత కోసం సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వంద శాతం ఓటు మ్యాపింగ్ ప్రక్రియకు ప్రతి ఒకరు సహకరించాలని జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. సోమవారం నాడు బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. సర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో వివిధ స్థాయిలో అధికారులతో వివిధ ప్రదేశాలలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ ఓటర్ ప్రక్రియ కు మరో 17 రోజుల సమయం ఉన్నదని, మీ ఇంటికి వచ్చే బూత్ లెవెల్ అధికారికి ఓటు అర్హత హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పూర్తి వివరాలతో కూడిన సమాచారం అందించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు భద్రత కోసం బిఎల్ఓ అందించిన ఫారం పై పూర్తి సమాచారంతో పేర్ల మార్పులు, అక్షర దోషాలు లేకుండా నింపి అందించాలని తెలుపుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటు కూడా జాబితా నుండి తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత బి ఎల్ ఓ పై ఉన్నదని, దీనికి ప్రజల సహకారం కూడా ఉండాలని ఈ ప్రక్రియ సజావుగా సాగినందుకు రాజకీయ పార్టీలు, వివిధ కాలనీ అసోసియేషన్లకు కార్యాలయంలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించామని, ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ యాక్టివ్ ఉంటే ఈ ఓటరు ప్రక్రియను ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకుపోగలమని అంతేకాకుండా ఓటర్ ఫామ్ నింపడంలో చాలామందికి అవగాహన కల్పించేందుకు బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయంతో పాటు క్రీడా ప్రాంగణం, చందన చెరువు, మంత్రాల చెరువు, పెద్ద చెరువు ల వద్ద ఉదయం పూట వాకింగ్ వచ్చే వారికి అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ యొక్క కార్యక్రమం వంద శాతం విజయవంతమైనందుకు మీడియా సహకారం కూడా ఉండాలని డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు.



# మొక్కలు నాటి పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలి: చినుకని యువరాజు

**సశీస్థాన్ నారాయణపురం,జూలై 06(క్రైమ్ మిర్రర్):** సశీస్థాన్ నారాయణపురం మండల గుడిమల్కాపురం గ్రామ శివారులోని శ్రీ గాయత్రి పాఠశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారత్ వికాస్ పరిషత్ కొమురంభీమ్ శాఖ కార్యదర్శి చినుకని యువరాజు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగ్యస్వామి కావాలి అని పిలుపునిచ్చారు. మొక్కలు మనకు ప్రాణవాయువు, స్వచ్ఛమైన వాతావరణం, నీడ, వర్షపాతం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయని వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయన, ఉపాధ్యాయులతో కలిసి మొక్కను నీరు పోశారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి, నాటిన మొక్కలను చెట్లుగా పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి నరేంద్ర కృష్ణ, పాఠశాల ఇంచార్జి ఆనంద్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీలు, మురికివాడల్లో తాగునీటి సరఫరా మెరుగుపర్చాలి

## అధికారులకు సూచించిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్ పల్లి, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కాలనీలతో పాటు మురికివాడల్లో కూడా తాగునీటి సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేపీహెచ్‌బీ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) హరిశంకర్‌ను కలిసి పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ పరిధిలోని సఫ్దర్ నగర్, దీన్ దయాళ్ నగర్, మోతీనగర్, 15వ ఫేజ్ ప్రాంతాల్లో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే మోతీనగర్‌లో కొత్త నీటి నిల్వ సంపు నిర్మించాలని బండి రమేష్ సూచించారు. దీంతో పాటు మురికివాడల్లో నివసించే ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన 20 వేల లీటర్ల ఉచిత తాగునీటి సరఫరా సమర్థవంతంగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న బండి రమేష్, ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ మేనేజర్లు త్రినాథరావు, చంద్రశేఖర్, లక్ష్మయ్యతో పాటు తూము వేణు, సతీష్ రెడ్డి, కృష్ణ రాజ్‌పుత్, రాజేష్, మైఖేల్, ఫణి కుమార్, రజిత, వనజ, మాధవి తదితర అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల పై విద్యార్థుల కు అవగాహన సదస్సు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రకృతి విపత్తులు ఎదురైనపుడు విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తల పై అవగాహన చైతన్యాన్ని కలిగి ఉండాలని నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ హైదరాబాద్ ప్రాంతీయ ఇన్స్ట్రక్టర్ బెటైన్ సింగ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు లో ఎన్ డి.ఆర్ ఎఫ్ బృందం వరదలు, భూకంపాలనుంచి, ఎ ఏవిధంగా వ్యవహరించాలో పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. చాకచక్యంగా వ్యవహరించడం వలన, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించ వచ్చని, గుండెనిబ్బరంతో విపత్తులను ఎదుర్కొనే మార్గాలను విద్యార్థుల భాగస్వామ్యం తో కార్యశాలను నిర్వహించారు. కార్యక్రమానికి డి.ఆర్.డి.ఏ ఏ పీ ఓ అజయ్ కుమార్ సమన్వయకర్త గా వ్యవహరించారు. రెస్క్యూ టీం సభ్యులు సందీప్ కుమార్ రెడ్డి సుధీర్ వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.పిచ్చయ్య డా.ఎం.వి.రమణ డా.ధర్మయ్య ఎన్.సి.సి కమాండెంట్ డా.ఓంకార్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


# క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

## సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా శిరీష సత్తూరు నియామకం

**కూకట్ పల్లి, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా శిరీష సత్తూరు నియామకం అయింది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ కి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డికి, అలాగే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం



శిరీష సత్తూరు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే నా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు అని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇస్తున్నాను.

# ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేసిన చిట్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దుల పూరి కృష్ణ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హైదరాబాదులోని అసెంబ్లీ ఆవరణంలో తన నూతన చాంబర్ ను ప్రారంభించారు ఎమ్మెల్యే వేముల వీరేశం కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన చిట్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 మంగళవారం 7-7-2026

# అఖండ భారతం కోసం ఆత్మబలిదానం చేసిన జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

## బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని విజేత కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా యువతలో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మేర యువ భారత్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో జన్మించిన ప్రముఖ విద్యావేత్త, జాతీయవాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులని తెలిపారు. దేశ సమైక్యత, అఖండ భారత నిర్మాణం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని, దేశ సమగ్రత కోసం ఆత్మబలిదానం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. జమ్మూ-- కాశ్మీర్ భారతదేశంలో పూర్తిగా విలీనం కావాలని ఆకాంక్షిస్తూ "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు" అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని



పేర్కొన్నారు. ఆయన ఆశయాలు దేశ సమైక్యతకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. కేవలం 33 సంవత్సరాల వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించి విద్యారంగంలో విశిష్ట సేవలు అందించారని, విద్య, క్రమశిక్షణ, జాతీయతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని తెలిపారు. యువత ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి దేశాభివృద్ధి, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల డీన్ నూకరాజు, ప్రిన్సిపాల్ కాత్యాయని, యువ నాయకులు పరశురాం, రేవంత్, కృష్ణ, వెంకటేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

### ఓటర్లకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** ఎస్.ఐ.ఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సర్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అని అధికారులు, బీఎల్‌వోలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి సహకారం అందించాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి నగర్ బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాగర్, విష్ణు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం


### ప్రగతి నగర్ వన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు





**కూకట్ పల్లి, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ లో బూతులు 604,605,606 లలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, బి ఎల్ ఓ లు సరిత, అరుంధతి, సునీత, బిల్ కలెక్టర్ రమేష్ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం–6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం–6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## ఛాంబర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని సర్పంచులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హైదరాబాదులో చాంబర్ కార్యాలయం ప్రారంభిస్తున్నారు పూజా కార్యక్రమానికి చిట్యాల మండల పెదకాపర్తి సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం అధ్యక్షతన మండలంలోని సర్పంచులు ఆవుల సుందర్, జోగు సురేష్, ఆవుల యాదయ్య, అందే రాములు, నారగోని దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రధానోత్సవం

### కూకట్‌పల్లికి చెందిన వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం





**కూకట్ పల్లి, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** పాండిచ్చేరిలోని కమ్మన్ కళాక్షేత్రంలో నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవంలో, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం చేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా, రాజకీయ రంగాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కరోనా, స్వైన్ ఫ్లూ వంటి మహమ్మారులు, హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫాన్లు, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాల్లో బాధితులకు అత్యవసర సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వ్యాపార రంగంలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటు ధరల్లో గృహాలను నిర్మించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. ప్రజాసేవ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా తపనను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ సంస్థ మందలపు సాయిబాబు చౌదరి ని డాక్టరేట్‌తో సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవనే జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కి ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో సముచితమని కొనియాడుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# అంబేద్కర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా,జులై 6, క్రైమ్ మిర్రర్:** భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెంలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవనం నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణ పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అంబేద్కర్ భవనానికి అవసరమైన మౌలిక వసతులపై కూడా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.భవనం ముందు సీసీ రోడ్డు నిర్మాణం, గ్రీనరీ అభివృద్ధి, పరిసరాల సుందరీకరణ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భవనాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడే విధంగా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టిఫీన్స్ మధ్యాహ్న భోజనం వద్దు

### పీఆర్సీ డీ ఏలు ఇవ్వండి

### ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి –ఇటికాల రవీందర్

**సంస్థాన్ నారాయణపూరశీ, జూలై 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండలంలోని వివిధ పాఠశాలలలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టిఫిన్స్ మధ్యాహన భోజనం వద్దు రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి మరియు డీ ఏ లను వెంటనే అమలు చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు హైయర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జి ఒ 342 అమలుకు అడ్డంకిగా ఉన్న మెమో నెంబర్ 26659 రద్దు చేయాలని కోరుతూ అలాగే పదోన్నతులలో అడ్డంకీగా ఉన్న ఆడక్వసీ అనే పదాన్ని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతుల కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుబ్బాక యాదయ్య చౌటుప్పల మండల అధ్యక్షులు జనపాల కిషన్ మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హనుమంతు కత్తుల ఉదయ ఉపాధ్యాయులు ఉమాదేవి, కిష్టయ్య,సునీత యాదగిరి,గణేష్,సునీత, తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 7-7-2026


# ఓటర్ల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతంగా చేయాలి






**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా,జూలై 6, క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుండి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన పిదప తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు.ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ చేయడం జరిగిందని, డిజిటైజేషన్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పకడ్బందీగా చేపడతామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు కార్యాచరణ ప్రకారంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు**

**చౌటుప్పల్,జులై 6, క్రైమ్ మిర్రర్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 71 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 45, సంక్షేమ శాఖ 5, జిల్లా పరిషత్ 4, గ్రామీణ అభివృద్ధి 3, సర్వే ల్యాండ్స్ 3, హౌసింగ్ 2, అటవీశాఖ 2, పంచాయితీ 2, వ్యవసాయ, విద్య, ట్రాన్స్కో, కోపరేటివ్, ఎస్సీ డెవలప్మెంట్, శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్, కృతిక, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జడ్పీ సీఈవో శోభారాణి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మునుగోడులో జర్నలిస్టుల నిరసన,వినతి పత్రం అందజేత

**ఫీజు రాయితీ సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని వినతి**



**మునుగోడు, జూలై 6 (క్రైమ్ మిర్రర్):** జర్నలిస్టుల పిల్లల చదువులకు సంబంధించి ఫీజు రాయితీ కల్పించే సర్క్యులర్‌ను ప్రభుత్వం వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తూ మునుగోడులో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మునుగోడు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాధికారి తలమల్ల మల్లేశంకు అందజేశారు.

ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ”జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి పిల్లలకు ఫీజు రాయితీ అమలు చేసేలా ఉన్నతాధికారులు తక్షణమే సర్క్యులర్ జారీ చేయాలి. ఆ సర్క్యులర్‌ను అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విధిగా పాటించేలా కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జాప్యం చేయకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల అభివృద్ధి అభినందనీయం

**జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను సందర్శించిన ఎస్సీఈఆర్టీ డిప్యూటీ డైరెక్టర్ నాంపల్లి రాజేష్**




**రామకృష్ణాపూర్, జూలై 6 (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లాకు ప్రత్యేక పరిశీలకులుగా నియమితులైన ఎస్సీఈఆర్టీ డిప్యూటీ డైరెక్టర్ నాంపల్లి రాజేష్ సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర )పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, డైనింగ్ హాల్, గ్రంథాలయంతో పాటు మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై బోధన నాణ్యత పెంపు, విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదలపై పలు సూచనలు చేశారు.పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులు, ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలు పెరగడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి భరత్, మందమర్రి మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జరీ సేవలు పునరుద్ధరణ...

**జనరల్ సర్జన్ గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ సర్జన్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ...**

**ప్రజాసేవలో తనదైన ముద్ర వేసుకున్న డాక్టర్ రామకృష్ణ..**

భద్రాద్రి కొత్తగూడెం జులై 06: భద్రాచలంలో గతంలో జరిగిన జనరల్ ట్రాన్స్ఫర్స్ వలన జనరల్ సర్జరీ డాక్టర్ లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురైన విషయం విధితమే... ప్రజలకు భద్రాచలం ఏజెన్సీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులు మణుగూరు ఆసుపత్రికి జనరల్ ట్రాన్స్ఫర్ పై వెళ్లిన డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ని మూడు రోజులు సోమ, మంగళ బుధవారాలు భద్రాచలంలో విధులు నిర్వహించవలసిందిగా డిప్టేషన్ ఇవ్వటం జరిగింది తద్వారా ఎంతో అనుభవం కలిగిన ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో పుట్టి ఇక్కడే తనదైన శైలిలో అమాయక ఆదివాసీలకు, పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో కాలం న...

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**చౌటుప్పల్,జులై 6, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ మండల్ పరిధిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది.చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కొయ్యలగూడెం గ్రామానికి చెందిన అల్మాస్ పేట యాదయ్య ( 53 ) సోమవారం తన బైక్ నెంబర్ ఏపీ 24 ఎం 6286 గల దానిపై మల్కాపురం వైట్ పార్క్ పక్కన కూలీ పని ఉండగా సాయంత్రం సుమారు 3:30 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి ఐటీ పార్కు నుండి వెళ్తుండగా మార్గమధ్యలో సాయంత్రం సుమారుగా 4 గంటల సమయంలో ఐటీ పార్క్ మెయిన్ గేట్ కి సుమారు 100 మీటర్ల దూరంలో అతని బైకుకు ఎదురుగా వస్తున్న టీఎస్ 15 యూఈ 1229 నెంబర్ గల డీసీఎం డ్రైవర్ యాదయ్య బైక్ కు ఢీకొట్టగా అతడు కిందపడి ఎడమ కాలు నుజ్జునుజ్జు అయిందని, అలాగే చాతికి, ముఖానికి కూడా తీవ్రమైన గాయాలు కాగా అల్మాస్ పేట యాదయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు.అక్కడి స్థానికులు వెంటనే మృతదేహాన్ని చౌటుప్పల్ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. అతడి భార్య అల్మాస్ పేట నరసమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ తెలిపారు.


## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో సేవలు మరింత మెరుగుపర్చాలి

**మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు డీఎంహెచ్‌వో డా. నరేందర్ రాథోడ్ ఆదేశాలు**




**మంచిర్యాల, జూలై 6 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ సూచించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గర్భిణిని తప్పనిసరిగా నమోదు చేసి, సమయానికి టీకాలు, మాతా--శిశు సంరక్షణ సేవలు అందించాలని ఆదేశించారు. ఉపకేంద్రాల్లో సమయపాలన పాటిస్తూ రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, డెంగీ తదితర కీటక జనిత వ్యాధులతో పాటు నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గ్రామపంచాయతీలు, మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం ‘డ్రై డే’ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి తాగునీటి వనరులపై సమాచారం సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.30 ఏళ్లు పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించి బీపీ, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలని తెలిపారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అనుమానితులకు పరీక్షలు నిర్వహించి, మొబైల్ డిజిటల్ ఎక్స్‌రే సేవలను వినియోగించి క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించాలని ఆదేశించారు. క్షయ రోగులకు పోషకాహారం అందేలా స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేయాలని సూచించారు.గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలతో కలిసి అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రజలతో సమన్వయంతో పనిచేస్తూ నాణ్యమైన సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం, సమయపాలన లోపం, మందుల కొరత ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డా. సుధాకర్ నాయక్, డా. అరుణశ్రీ, డా. అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ రషీద్, డీపీవో ప్రశాంతి, డీపీహెచ్ఎన్ ఆర్ఎస్ పద్మ, డీడీఎం ప్రవళిక, క్షయవ్యాధి నియంత్రణ కోఆర్డినేటర్ సురేందర్, డీడీఎం భాగ్య, ఎన్‌సీడీ కోఆర్డినేటర్ లక్ష్మణ్ స్వామి తదితరులు, జిల్లాలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు పాల్గొన్నారు.

## హోంగార్డ్ గట్టక్కకు పోలీసుల అంతిమ వీడ్కోలు



**మందమర్రి, జూలై 6 (క్రైమ్ మిర్రర్ ):** మందమర్రి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ గట్టక్క అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. ఆమె మరణం శాఖకు తీరని లోటని సహచర సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మందమర్రి సీఐ పర్సా రమేష్, ఏఎస్సైలు మజీద్ ఖాన్, మిలన్ తదితరులు గట్టక్క నివాసానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గట్టక్క పోలీస్ శాఖకు అందించిన సేవలను స్మరించుకున్న అధికారులు, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని,అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హోంగార్డులు, స్థానికులు పెద్ద పాల్గొని గట్టక్కకు తమ చివరి వీడ్కోలు పలికారు.

# మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి సస్పెండ్

## అవినీతి ఆరోపణలపై ఉన్నతాధికారుల కొరడా

### క్రైమ్ మిర్రర్ కథనాల ఎఫెక్ట్




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** పోలీస్ స్టేషన్‌లో 'ఖాకీ అరాచకాలపై 'క్రైమ్ మిర్రర్' అనే వరుస కథనాలకు ఉన్నతాధికారులు స్పందించారు. బాధితులపై అక్రమ కేసులు, అవినీతి, అక్రమ వసూళ్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న, సబ్ ఇన్‌స్పెక్టర్ మునగాల కృష్ణారెడ్డిని గురువారం సస్పెండ్ చేస్తూ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అదే సమయంలో మిర్యాలగూడ 2 టౌన్ ఎస్ఐ రాంబాబును మర్రిగూడకు బదిలీ చేస్తూ, గత కొద్ది రోజుల క్రితం కృష్ణారెడ్డిని విఆర్‌కు అటాచ్ చేసారు. క్రైమ్ మిర్రర్ ప్రచురించిన కథనాలపై విచారణ జరిపిన అనంతరం, ఈ చర్యలు తీసుకోవడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**క్రైమ్ మిర్రర్' కథనాలతో కదిలిన యంత్రాంగం - విచారణలో వెలుగుచూసిన అవినీతి బాగోతం**

క్రైమ్ మిర్రర్ పత్రిక 23 ఏప్రిల్ 2026 నుండి, మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఖాకీ అరాచకం" పేరుతో వరుస కథనాలు ప్రచురించింది. వెంకెపల్లి తండాకు చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య వీడియో వ్యవహారంలో, బాధితుల పక్షాన నిలిచిన 15 మంది అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం, యువకులపై డీజే నెపంతో కేసులు పెట్టడం, లెంకలపల్లి పేకాట కేసులో నిందితుల నుండి మాజీ ప్రజాప్రతినిధి ఖాతా ద్వారా, యాభై వేల రూపాయల వసూళ్లు, ఆ మొత్తాన్ని బీజేపీ లీడర్ ఖాతా నుండి మార్చుకున్నారనే ఆరోపణలు, హోటల్ బిల్లులు సైతం బాధితులతో కట్టించుకోవడం వంటి, అంశాలను క్రైమ్ మిర్రర్ కథనాలు వెలుగులోకి తెచ్చాయి. ఈ కథనాలపై స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే విచారణకు ఆదేశించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం, ఈ అరాచక పాలనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి సదరు అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీస్ శాఖ, ప్రాథమిక విచారణలో ఎస్ఐ కృష్ణారెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ కేసుల ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు గుర్తించింది.

**సస్పెన్షన్ వేటు, కొత్త ఎస్ఐ నియామకం - ఊపిరి పీల్చుకున్న మండల ప్రజలు**

విచారణ నివేదిక ఆధారంగా ఉన్నత అధికారులు, గురువారం మునగాల కృష్ణారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో మిర్యాలగూడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాంబాబును మర్రిగూడకు బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ చర్యలతో మర్రిగూడ మండలంలో శాంతిభద్రతలు, తిరిగి అదుపులోకి వస్తాయని, అక్రమ దందాలు, మాఫియాలకు అడ్డుకట్ట పడుతుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజా సమస్యలను గాలికొదిలేసి, బాధితులపైనే అక్రమ కేసులు బనాయిస్తూ పోలీస్ స్టేషన్‌ను అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ కృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవడం హర్షనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. 'క్రైమ్ మిర్రర్' ప్రచురించిన సత్య నిరూపణ కథనాలే ఈ మార్పుకు కారణమని, పత్రికా స్వేచ్ఛకు, నిజాయితీ గల జర్నలిజానికి దక్కిన విజయమిదని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడి, అన్యాయాలను ఎండగడుతూ 'క్రైమ్ మిర్రర్' చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఐ కృష్ణారెడ్డిపై చర్యలపై మండల ప్రజలు, బాణాసంచా కాల్చిన విషయం అందరికి విధితమే..



## నూతన విప్ ఛాంబర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం



ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలోని తన నూతన విప్ ఛాంబర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , భువనగిరి పార్లమెంట్ సభ్యులు ,చామల కిరణ్ కుమార్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్ , బల్మూరి వెంకట్ , యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే ,కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తదితరులు హాజరై వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

### మర్రిగూడ తహసీల్దార్ కు ప్రెస్ క్లబ్ వినతి




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు, ప్రైవేటు పాఠశాలల్లో విద్యా ఫీజులపై 50 శాతం రాయితీ కల్పించాలని, మర్రిగూడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం పెరుగుతున్న విద్యా ఖర్చుల కారణంగా, జర్నలిస్టుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల భారం అధికంగా ఉందని, వారు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ వృత్తి ధర్మంగా ఎండనక, వాననక, రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారని, కానీ వారి పిల్లల చదువుల విషయంలో మాత్రం, తగిన ప్రోత్సాహం లేకపోవడం బాధాకరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేటు పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేసి, జర్నలిస్టుల పిల్లలకు ట్యూషన్ ఫీజు, ఇతర చెల్లింపులలో 50 శాతం రాయితీ వర్తింపజేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేలా చూడాలని ప్రెస్ క్లబ్ సభ్యులు తహసీల్దార్ ను కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూపొందించాల్సిన అవసరం ఉందని, ఇది నాలుగో స్తంభానికి ఇచ్చే గౌరవంగా భావిస్తామని అన్నారు. ఈ వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, జర్నలిస్టుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని, త్వరలోనే మంచి నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మణుగూరు నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్

## ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యం: డీజీపీ సి.వి. ఆనంద్






**భద్రాద్రి కొత్తగూడెం జులై 06:** జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన మెరుగైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో మణుగూరులో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సహకారంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ సమర్థవంతంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించగలుగుతున్నామని డీజీపీ తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తు, సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల విచారణ వంటి అంశాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సమాజాన్ని వినాశన దిశగా నడిపిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలను ఈ ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈగల్ వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ రహదారి ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే ముఠాలను తీవ్రవాదుల మాదిరిగానే పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ నూతన పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్‌లో కల్పించిన ఆధునిక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలందించడంలో జిల్లా యంత్రాంగం పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ నూతన పోలీస్ స్టేషన్ దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం డీజీపీ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు స్నేహపూర్వక, పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రూ. 7.50 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలంలో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో సుమారు రూ. 7.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి, బిటి రోడ్ల నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ఘనంగా శంకుస్థాపన చేశారు. శంషాబాద్ మండలంలోని కాచారం, చౌదర్ గూడా, పాల్మకూల్ గ్రామాల్లో ఈ అంతర్గత రహదారుల నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే ధ్యేయంగా ఈ నిధులను కేటాయించడం జరిగిందని, పనులను నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణంలో జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో స్థానిక గ్రామ సర్పంచులు, వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, హెచ్ఎండిఏ ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు. రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.





# మర్రిగూడ మండలంలో 15వ ఆర్థిక సంఘం నిధుల్లో అవినీతి.!

## సొంత కుటుంబ సభ్యుల పేరిట ప్రజాధనం దోపిడీ

## జరగని పనులకు సైతం.. ఫేక్ బిల్స్ ఓచర్స్ తో డ్రా..

## జిల్లా కలెక్టర్, అధికారులతో కమిటీ వేసి విచారణ చెయ్యండి.. ప్రజల డిమాండ్..






**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలంలో 15వ ఆర్థిక సంఘం, నిధుల వినియోగంలో భారీ స్థాయిలో అక్రమాలు, గోల్‌మాల్ జరిగినట్లు మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన, కోట్ల రూపాయల నిధులు సరైన మార్గంలో ఖర్చు కాకుండా, పంచాయతీ అధికారుల సొంత కుటుంబ సభ్యుల పేరిట బదిలీ చేసినట్లు.. జరగని పనులకు సైతం బిల్లులు డ్రా చేసినట్లు ప్రచారం కొనసాగుతుంది. ఈ వ్యవహారంపై 'క్రైమ్ మిర్రర్' ప్రతినిధి తుప్పరి రఘు, మర్రిగూడ ఎంపీడీఓకు ఫిర్యాదు చేయడంతో, ఈ వ్యవహారం మండల వ్యాప్తంగా చర్చనియాంశంగా మారింది. ప్రస్తుతం అదే తంతుతో అధికారికంగానే దందా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తో సహా, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మళ్లీ ఇలాంటి తప్పు జరగకుండా వ్యవస్థలో సమూల మార్పులు, తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. 1 ఏప్రిల్ 2024 నుండి 31 డిసెంబర్ 2025 వరకు మండలంలోని, అన్ని గ్రామ పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద, జరిగిన ప్రతి పనికి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఫిర్యాదులో కోరారు. ప్రతి పనికి గ్రామ సభ ఆమోదం, పంచాయతీ తీర్మానాలు, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అనుమతులు, అంచనాలు, వర్క్ ఆర్డర్లు, బిల్లులు, ఎంబీ రికార్డులు, కాంట్రాక్టర్ల పేర్లు, బ్యాంక్ ఖాతా వివరాలు, లెడ్జర్లు, నోట్ ఫైల్ పనులతో సహా, అన్ని పత్రాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్ర స్థాయిలో పనులను తనిఖీ చేసి, నాణ్యతను నిర్ధారించి, ప్రజాధనం సక్రమంగా ఖర్చు అయ్యిందో లేదో తేల్చాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాల్సిన అవసరం ఉందని ఫిర్యాదుదారు అభిప్రాయపడ్డారు. ఇది ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణ కాదని, వ్యవస్థలో పారదర్శకత పెంచి ప్రజాధనాన్ని కాపాడేందుకే తాము ఈ ఫిర్యాదు చేస్తున్నామని స్పష్టం చేశారు.

**జరగని పనులకు బిల్లులు.. సొంత మనుషుల పేరిట సొమ్ము**

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, మండలంలో జరిగిన అవినీతి తీరు కలవరపరుస్తోంది.! క్షేత్ర స్థాయిలో ఎలాంటి పనులు జరగకపోయినా, కాగితాలపై మాత్రం పనులు పూర్తయినట్లు చూపి బిల్లులు డ్రా చేసినట్లు ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. నిజంగా జరిగిన పనులకు కూడా, అసలు ఖర్చు కంటే నాలుగు రెట్లు అధికంగా బిల్లులు తీసి, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఫేక్ బిల్స్, ఫేక్ వోచర్లు తయారు చేసి, తప్పుడు వివరాలు నమోదు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ప్రొసీజర్ లోపాలు పూర్తిస్థాయిలో ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్ని చోట్ల తెల్ల కాగితాలను అప్లోడ్ చేసి కూడా, నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. చేసినట్లు చూపించిన పనులకు సంబంధం లేని సొంత సభ్యుల పేరిట, వారి బంధువుల పేరిట ప్రజా సొమ్మును బదిలీ చేసి, గ్రామ పంచాయతీ నిధులను కొల్లగొట్టినట్లు స్థానికులు మండిపడుతున్నారు. ఈ తరహా అక్రమాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, అధికారుల అండదండలతోనే ఇదంతా జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

**ప్రత్యేక కమిటీతో విచారణ..బాధ్యుల సస్పెన్షన్ కు డిమాండ్**

ఈ వ్యవహారంపై మండల అధికారుల విచారణ కాకుండా, జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ, డీపీఓ వంటి ఉన్నతాధికారులు, వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, 15వ ఆర్థిక సంఘం బడ్జెట్ పై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విచారణలో నిబంధనల ఉల్లంఘనలు, నిధుల దుర్వినియోగం, అవినీతి తేలితే బాధ్యులైన అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులపై కఠినమైన శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, వారిని వెంటనే సస్పెండ్ చేయాలని మండల ప్రజలు పట్టుబడుతున్నారు. దుర్వినియోగమైన ప్రభుత్వ సొమ్మును బాధ్యుల నుండే, రికవరీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి లెక్కలను బహిరంగపరచాలని, ఇకపై ఇలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా, పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రజా సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై, ఉక్కుపాదం మోపితేనే మళ్లీ ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ఉంటాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# హైదర్‌గూడ చౌరస్తాలో జన్‌సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ చౌరస్తాలో జన్‌సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వారు చేసిన సేవలు స్వాతంత్ర్యం అనంతరం దేశం గాడి తప్పుతున్న వేల సమస్యలపై గళమెత్తి దేశాభివృద్ధికి జాతీయవాద భావాలతో పని చేసే జన్‌సంఘ్(నేడు బీజేపీ)ను స్థాపించారని గుర్తు చేశారు. భారత్ ఒక విశ్వగురుగా, వాసుదైక కుటుంబంగా ప్రపంచానికి ఆదర్శంగా ఆయన రూపుద్దిదుకోవడమే ముఖర్జీ ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ విజయ్‌కుమార్, జయానంద్‌రెడ్డి, నల్లింగ్ రమేష్, జి.రాజు, సతీష్, శ్రీను, లక్ష్మీకాంత్‌రెడ్డి, శివ, ప్రవీణ్‌చెంద్, శేఖర్ శెట్టి, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాలు



గండిపేట(క్రైం మిర్రర్): అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ అన్నారు. ఖానాపూర్‌లో భారతదేశ నిర్మాణంలో స్ఫూర్తివంతమైన సేవలు అందించిన గొప్ప నేత డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే గండయ్య, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ పెద్దపులి కృష్ణ(కిషన్), ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పెద్దపల్లి శంకర్, ఉపాధ్యక్షులు డప్పు రవీందర్, లింగంపల్లి యాదయ్య, కె.సతీష్, ఎల్.బాబు, పి.శ్యాంసున్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ముమ్మరంగా ఓటర్ల ఎన్యుమరేషన్ ప్రక్రియ



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదు, ఎన్యుమరేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాజేంద్రనగర్‌లోని బూత్ నెంబర్లు 329, 330, 331 పరిధిలో గల మాణిక్యమ్మ కాలనీ మరియు అంబేద్కర్ నగర్ బస్తీలలో బూత్ స్థాయి అధికారులు విస్తృతంగా పర్యటించారు. బీఎల్‌ఓలు లలిత, లక్ష్మి, శశిరేఖలు ఉదయం నుండి సాయంత్రం వరకు, అలాగే ప్రజలు ఇళ్లకు చేరుకునే వరకు రాత్రి 7 గంటల వరకు బస్తీల్లోనే అందుబాటులో ఉండి తమ విధులను నిర్వహించారు. ఓటర్లకు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పిస్తూ, వివరిస్తూ ఎన్యుమరేషన్ ఫామ్స్ దాదాపు 80 శాతానికి పైగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి గోల్కొండ – గోషామహల్ జిల్లా ఇన్‌ఛార్జ్ వై. శ్రీధర్, బిఎల్‌ఎ-2 ఈ. వేణుగోపాల్, ఎస్. పెంటయ్య, అరుణ్ కుమార్‌లు హాజరై బీఎల్‌ఓలకు అవసరమైన సహకారాన్ని అందిస్తూ పనులను పర్యవేక్షించారు. గత నెల మే 25వ తేదీన ప్రారంభమైన ఈ ప్రత్యేక ఓటర్ల నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమం ఈ నెల జూన్ 24వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. స్థానిక పోలింగ్ స్టేషన్ అయిన ఏబీఎన్ హైస్కూల్ నందు బీఎల్‌ఓలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, అలాగే మిగిలిన ఇళ్లను కూడా కవర్ చేస్తూ ఇంటింటికీ తిరిగి సర్వే పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు. ఇంకా ఓటు హక్కు లేని వారు, మార్పులు చేర్పులు చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తక్షణమే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందించాలి

## ప్రభుత్వ పాఠశాలల, సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫాంలు అందించాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాఠశాలలు ప్రారంభమైన రోజునే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందిస్తామని హామీ ఇచ్చి, నేటి వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పూర్తిస్థాయిలో అందకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత కూడా పుస్తకాలు, నోట్‌బుక్స్ అందించకపోతే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు ఎంఈవో పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పెరుగుతున్నప్పటికీ వాటిని పర్యవేక్షించే అధికారులు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి ఇప్పటికీ పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు విద్యార్థుల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకే పరిమితమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర, ఇస్కాన్ వంటి సంస్థలకు అప్పగించడం వల్ల అనేక చోట్ల నాణ్యతలేని భోజనం అందుతోందని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే మహిళా సంఘాల ద్వారా మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి కార్యాలయాలను ముట్టడిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ జిల్లా కమిటీ సభ్యులు సుశాంత్ బాలాజీ జిల్లా నాయకులు వీరేందర్ లోకేష్ శ్యామ్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.







# పులిచింతల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద ఉద్రిక్తత

సూర్యాపేట: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పులిచింతల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. గత ఎనిమిదేళ్లుగా పని చేస్తున్న తాత్కాలిక కార్మికులను ఉన్నపళంగా జెన్కో సంస్థ తొలగించినట్లు కార్మికులు ఆరోపించారు. తమను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి, తక్కువ జీతం ఇచ్చి గొడ్డు చాకిరి చేయించుకున్నారని కార్మికులు ధర్నాకు దిగారు. ఉన్నపళంగా తీసేస్తే తాము ఎటు పోవాలంటూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ముందు కార్మికులు నిరసన కు దిగారు. తమను తిరిగి పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# టీడీపీ నేత షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేత

**ఖమ్మం:** ఖమ్మంలో టీడీపీ నాయకుడి షాపింగ్ కాంప్లెక్స్ ను అధికారులు కూల్చివేసారు. శ్రీనివాస్ నగర్లోని అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న టీడీపీ నాయకుడు పెనుగొండ ఉపేందర్కి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేసారు. ఖమ్మం నగర కమిషనర్ ఆదేశాలతో తెల్లవారుజామున 4 గంటలకు పోలీసుల పహారాలో కార్పొరేషన్ అధికారులు జేసీబీలతో కూల్చివేసారు.

# సుప్రభ ట్రస్ట్ 10 ఏళ్ల గ్రీన్ ఎనర్జీ రోడ్‌మ్యాప్ విడుదల

### ఐఆర్ఈ ఎక్స్‌పో 2026లో భాగస్వామ్యం

గండిపేట(క్రైం మిర్రర్): హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ), ప్రాచీన భారతీయ విజ్ఞాన శాస్త్రాల సమ్మేళనంతో పనిచేస్తున్న ప్రముఖ సంస్థ సుప్రభ ట్రస్ట్, రాబోయే పదేళ్ల కాలానికి (2026--2036) సంబంధించిన ప్రతిష్టాత్మక గ్రీన్ ఎనర్జీ రోడ్‌మ్యాప్ను ప్రకటించింది. ప్రభుత్వ సంస్థలు సొంతంగా విద్యుత్ ఉత్పత్తి (సెల్ఫ్ జనరేషన్) చేసుకునేలా ఈ ప్రణాళికను రూపొందించారు. అలాగే హైదరాబాద్‌లో ప్రారంభమైన ప్రతిష్టాత్మక ఐఆర్ఈ ఎక్స్‌పో 2026 లో తాము భాగస్వామ్యం వహిస్తున్నట్లు ట్రస్ట్ వెల్లడించింది. గడిచిన దశాబ్ద కాలంగా ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్న సుప్రభ ట్రస్ట్, భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ విస్తరణ మూడు ముఖ్యమైన అంశాలపై ఆధారపడి ఉందని స్పష్టం చేసింది. సోలార్ సెల్స్, బ్యాటరీలు, విండ్ టర్బైన్లు, ఈవీలు వంటి కోర్ ఇంజనీరింగ్ వ్యవస్థలు. సాంకేతికతకు అయ్యే ఖర్చు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, సామాన్య వినియోగదారునికి అందుబాటు ధరలో ఉండటం, డీలర్ నెట్‌వర్క్, అమ్మకాల తర్వాత లభించే సర్వీస్ (ఆఫ్టర్ సేల్స్ సర్వీస్). సరైన సర్వీస్ నెట్‌వర్క్ లేకపోతే ఎంతటి అధునాతన సాంకేతికత అయినా మార్కెట్లో నిలబడలేదని ట్రస్ట్ పేర్కొంది. 2019 నుండి 2023 వరకు వివిధ కళాశాలలు, పరిశోధనా కేంద్రాలలో సుప్రభ ట్రస్ట్ నిర్వహించిన అధ్యయనంలో విద్యాసంస్థల పరిశోధనలు వాణిజ్యపరంగా మార్కెట్లోకి రావడంలో లోపాలున్నట్లు గుర్తించారు. ఈ గ్యాప్‌ను భర్తీ చేయడానికి పోలీస్ శాఖ, టీజీఎస్ఆర్టీసీ , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక ప్రభుత్వ విభాగాలతో సుప్రభ ట్రస్ట్ చేతులు కలిపింది. ఈ డేటా ఆధారంగా రూపొందించిన 2026-2036 రోడ్‌మ్యాప్ ముఖ్య ఉద్దేశాలు ప్రభుత్వ సంస్థల్లో తక్షణమే 15% నుండి 25% వరకు విద్యుత్ ఖర్చుల ఆదా, రాబోయే 10 ఏళ్లలో ప్రభుత్వ సంస్థలను స్వయం సమృద్ధి గల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మార్చడం, వ్యవస్థల స్థిరత్వం కోసం దశలవారీగా ఈ మార్పులను అమలు చేయడం.

**ఐఆర్ఈ ఎక్స్‌పో 2026 విశేషాలు**

హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, ప్రసాద్స్ ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండిఏ గ్రౌండ్స్‌లో జూలై 3, 4 తేదీల్లో దేశంలోనే మొట్టమొదటి ఎడిషన్ 'ఐఆర్ఈ ఎక్స్‌పో 2026' నిర్వహించబడుతోంది. ముఖ్యంగా సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలపై ఫోకస్ చేసే ఈ ప్రదర్శనలో సుప్రభ ట్రస్ట్ స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే సెప్టెంబర్, నవంబర్ 2026లో తదుపరి మార్గదర్శక కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## మా టీవీ గుడి ఛానెల్ దివ్య భక్తి గీతం క్యాసెట్‌ను విడుదల చేసిన మాజీ మంత్రి హరీష్ రావు




గండిపేట(క్రైం మిర్రర్): భక్తి, సంస్కృతి, సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రతి ఇంటికి, ప్రతి హృదయానికి చేరవేసే లక్ష్యంతో మా టీవీ గుడి ఛానెల్ రూపొందించిన దివ్య భక్తి గీతం క్యాసెట్‌ను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఘనంగా విడుదల చేశారు. క్యాసెట్ విడుదల అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ.. గుడి గీతం అనేది మనిషికి మానసిక ప్రశాంతతను ఇచ్చే ఒక గొప్ప శక్తి మన సమాజానికి సంస్కృతి అనేది మూలస్తంభం వంటిది ఈ రెండింటినీ భవిష్యత్తు తరాలకు సురక్షితంగా చేరవేయాలంటే ఇలాంటి ఆధ్యాత్మిక వేదికలు ఎంతగానో అవసరం అని పేర్కొన్నారు. సమాజానికి చక్కని ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న మా టీవీ గుడి ఛానెల్ యాజమాన్యాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో యువతలో భారతీయ సంస్కృతిపై మరింత అవగాహన పెంచేలా, వారిని భక్తి మార్గంలో నడిపించేలా ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలను రూపొందించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఈ ఛానెల్ భవిష్యత్తులో మరెన్నో విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోట మనోజ్ కుమార్, సితారాం దూళిపాల, ఏర్పుల శ్రీకాంత్, రామాంజనేయులు, రామకృష్ణ రెడ్డి, మా టీవీ గుడి ఛానెల్ యాజమాన్య ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**గండిపేట(క్రైం మిర్రర్):** మహిళ కనిపించకుండాపోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుద్వేల్‌లోని కరుణాలయంలో ఉంటున్న మహిళ హెబేబా(34) ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. దీంతో చుట్టు పక్కల ప్రాంతాలలో వెతికినా ప్రయోజనం లేకుండాపోయింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం

### చింతకాని మండలంలో జగన్నాథపురం వద్ద సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం(మత్కేపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బంది చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు. వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ, నెక్నాంపూర్ తాగునీటి అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి- బీఆర్ఎస్ డిమాండ్

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో తాగునీటి పంపిణీలో జరుగుతున్న తీవ్ర అక్రమాలు, అసమానతలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ఈఎస్ఆర్) సకాలంలో ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంపై పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అల్కాపూర్ టౌన్‌షిప్ స్పోర్ట్స్ పార్క్, కృష్ణారెడ్డి ఎన్‌క్లేవ్, ఎల్ఐసీ కాలనీ / సాయి చంద్ర కాలనీలలో నిర్మించిన రిజర్వాయర్లను 2025 ఫిబ్రవరి 6న ప్రారంభించిన ప్పటికీ, అవి ప్రజలకు ఉపయోగపడటం లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కార్తీక్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన వాక్ ఫర్ వాటర్ కార్యక్రమం తర్వాతే జలమండలి జంక్షన్ కనెక్టివిటీ పనులు ప్రారంభించారని, దీనివల్ల రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని స్పష్టమవుతోం దన్నారు. అప్పటి మణికొండ మున్సిపాలిటీ వేసిన హై డెన్సిటీ పైప్‌లైన్లు, జలమండలి పైప్‌లైన్ వ్యవస్థల మధ్య సాంకేతిక సమన్వయం లోపించిందని, దీనివల్ల భవిష్యత్తులో భారీగా లీకేజీలు ఏర్పడి నీరు వృధా అయ్యే ప్రమాదముందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కొన్ని గేటెడ్ కమ్యూనిటీలకు





డిస్ట్రిబ్యూషన్ లైన్లు వేయకుండా, నేరుగా ట్రంక్ లైన్ల నుంచే బల్క్ కనెక్షన్లు ఇచ్చారని బీఆర్ఎస్ ఆరోపించింది. దీనివల్ల కొందరికి నిరంతరాయంగా నీరు అందుతుంటే, మెజారిటీ కాలనీలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం సమాన తాగునీటి పంపిణీ ప్రతి పౌరుడి జీవన హక్కులో భాగమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్లు ఆలస్యంగా వినియోగంలోకి రావడానికి గల కారణాలు జంక్షన్ కనెక్టివిటీ పనుల్లో జరిగిన జాప్యంపై విచారణ, పైప్‌లైన్ల వ్యవస్థల్లో ఉన్న సాంకేతిక లోపాలపై సమీక్ష, నిబంధనలకు విరుద్ధంగా ట్రంక్ లైన్ల నుంచి నేరుగా బల్క్ కనెక్షన్లు ఇచ్చిన అంశం, నీటి పంపిణీలో అసమానతలకు కారణమైన అధికారులు, కాంట్రాక్టర్ల పాత్రపై చర్యలు, అవసరమైతే బదిలీ అయిన లేదా పదవీ విరమణ చేసిన అధికారుల అవినీతి, అక్రమ ఆస్తులపై చట్టపరమైన దర్యాప్తు. ప్రజాధనంతో నిర్మించిన మౌలిక వసతులు అందరికీ సమానంగా అందాలని, మణికొండ, నెక్నాంపూర్ ప్రజలకు న్యాయమైన తాగునీరు సరఫరా అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, జై రామ్, షేక్ ఆరిఫ్, సుమనళిని, కందడ ప్రవీణ్ కుమార్, సుమన్, చెరుకూరి బాలాజీ, శ్యామ్, నగేష్, మనీష్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండాలను తలపిస్తున్న బస్తీలు

### మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాం ఎస్. వెంకటేష్

### ఎమ్మెల్యే నివాసానికి దగ్గరలో ఉన్న కరువైన అభివృద్ధి

### కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్




**గండిపేట(క్రైం మిర్రర్):** సమస్యల సుడిగుండాలను తలపిస్తున్న బస్తీలు కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ బస్తి బాట కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి పాల్గొన్నారు. బస్తీబాట కార్యక్రమంలో అడుగడుగున సమస్యలతో బస్తీలు కొట్టుమిట్టాడుతున్నాయని, అధికారులు,ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు తీర్చాలని ప్రజలు పలు సమస్యల వినతులతో వెంకటేష్ ని అభ్యర్థించారు. కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబు రెడ్డి నగర్ లో సమస్యల సుడిగుండంలో కాటేదాన్ డివిజన్ మునిగి తేలుతున్నది ఎక్కడ చూసినా నోరు తెరుచుకున్న మాన్ వాళ్ళు తవ్విన రోడ్లు మంచి నీటిపైప్లైన్ కి రంధ్రాలు పడి మురికి నీరు కాస్త మంచినీటి పైప్ లైన్ లో కి వెళ్లి మంచినీళ్లు కాస్త కలుషితమై దుర్వాసనతో వస్తున్న నీరు తాగా లేక ఎవరు పట్టించుకునే నాధుడు లేక మా గోడు ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్న కాలనీవాసులు బస్తీ బాట కార్యక్రమానికి వచ్చిన బి ఆర్ ఎస్ నాయకులతో అక్కడి కాలనీవాసులు వారు పడుతున్న గోసను తెలిపారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన అని చెప్పు కుంటున్న ప్రభుత్వం అభివృద్ధి మా లక్ష్యం అని సంకలు గరేసుకుని తిరుగుతున్న నాయకులు ఎమ్మెల్యే గారి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న పలు కాలనీలలో ఎందుకు అభివృద్ధి జరుగుతా లేదో మరి అర్థమవుతలేదు పెద్ద పెద్ద పూలదండలు పెద్ద పెద్ద శాలువాలు రోడ్డు పొడవున స్వాగతం పలుకుతు భజనలు చేసే పెద్దలు నివసించే కాలనీలో మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు కటిక పేదలు నివసించే కాటేదాన్ డివిజన్ లో గాని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో గాని పెద్ద పెద్ద దండలు శాలువాలు రోడ్డు పొడవున స్వాగతం పలికే నాయకులు లేరన్న ఈ కాటేదాన్ మైలార్ దేవ్ పల్లి డివిజన్లపై చిన్న చూపు చూస్తూ ఉన్నారు కొన్ని రోజులు ఓపిక పట్టండి గెలిచేది కారే వచ్చేది కే సీ ఆర్ సరే. అప్పుడు అభివృద్ధి అంటే ఏందో మేము చూపించాము మళ్లీ మేమేచూపిస్తాము అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శ్రీను, సింహాద్రి, ఆర్. కుమార్, ప్రకాష్, బొంబాయి రవి, నవీన్, సూరి, కార్తీక్, శ్రీను, అశోక్, నాని, మహేందర్, అఖిల్, రామస్వామి, మోహన్, వెంకటరమణ, అనిల్, సంతోష్, మురళి, శేఖర్, కిరణ్, లక్ష్మణ్, వెంకటేష్, పెద్ద ఎత్తున బి ఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.

## నిబంధనల ముసుగులో అక్రమాలకు తెర లేపుతున్న

# ఓ సబ్ రిజిస్ట్రార్




**సాంకేతిక లోపాన్ని ఆసరాగా చేసుకుని ఫోర్జరీ పత్రాలతో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు**

**కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ పై చర్యలేవి?!**

**ఇస్తే ఇస్తే నాకు ఒక మెమో ఇస్తారు... అంతకంటే చేసేదేముందంటూ బాహాటంగానే అక్రమాలకు పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్**

**ఇంత జరుగుతున్నా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఏమి చేస్తున్నట్లు?, విజిలెన్స్, ఏసీబీ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారా??**

**డాక్యుమెంట్ రైటర్ల అండదండలకు అవినీతికి పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్ అక్రమాలపై ఇకపై ఆధారాలతో సహా వరుస కథనాలు...**

**నిబంధనలు అడ్డంగా పెట్టుకుని ఓ సబ్ రిజిస్ట్రార్ అన్నీ తెలిసే అక్రమాలకు పాల్పడుతున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగర శివారులోని ఓ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని చాకచక్యంగా తన అక్రమాలకు కేంద్రంగా వాడుకుంటున్న ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు తావునిస్తోంది. సాంకేతిక లోపాన్ని ఆసరాగా చేసుకుని ఏకంగా ఓ డాక్యుమెంట్ రైటర్ తో కలిసి ఆరు ప్లాట్ లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా, ఆ తర్వాత తాపీగా వాటిని రద్దు చేస్తున్నానని పేర్కొనడం విడ్డూరంగా ఉంది.**

(క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి )




అయితే అందులో ఒక ప్లాట్ ఇప్పటికీ ఫోర్జరీ పత్రాలతోనే రిజిస్ట్రేషన్ కొనసాగుతుండడం విశేషం. ఇదంతా తనకు తెలిసే జరిగినప్పటికీ, తాను నిబంధనల ప్రకారమే నడుచుకున్నట్లు పేర్కొంటూ, తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాన్ని చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ పై బాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం, ఫోర్జరీ పత్రాలతో ఇతరుల ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయకపోవడం చట్టాలలోని డొల్లతనాన్ని తెలియచేస్తుంది. ఏకంగా కోట్ల విలువ చేసే ప్లాట్ లను కబ్జా చేసి ఇతరులకు సబ్ రిజిస్ట్రార్ అండదండలతో ప్లాట్ల యజమానులను నోళ్ల లో మన్ను కొట్టి ఇతరులకు విక్రయించిన భూమాఫియా, సబ్ రిజిస్ట్రార్ చట్టాలలోని లోసుగులను ఆధారంగా చేసుకుని స్వేచ్ఛగా ఇంకా విహరిస్తుండడం పరిశీలిస్తే, దేశంలో ఉన్నవాడికి ఒక న్యాయం, లేనివాడికి మరో న్యాయం అనేది స్పష్టం అవుతుంది. వివరాలలోకి వెళ్తే... తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలో 1992 లో 16 మంది యజమానులు కలిసి 17 ఎకరాలలో 225 ప్లాట్లతో కూడిన ఓ వెంచర్ అభివృద్ధి చేశారు. అయితే ఇందులో 9 మంది యజమానులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఓ మంత్రి సోదరుడికి తమ ప్లాట్లను తాకట్టు పెట్టి తమకు అవసరమైన నగదు మొత్తాన్ని అప్పుగా తీసుకున్నారు. దానికి గాను వారు తమకు 16 మంది యజమానులు పంచుకోగా వచ్చిన ప్లాట్లను జిపిఏ చేశారు. ఆ తరువాత తాము తీసుకున్న అప్పు మొత్తాన్ని ఆనాటి మంత్రి సోదరుడికి అణా పైసలతో సహాతిరిగి చెల్లించి, తమ ప్లాట్లను ఇతరులకు విక్రయించారు. అయితే, ఆ తరువాత అతడికి ఇచ్చిన జిపిఏను క్యాన్సల్ చేయకుండా అలాగే వదిలేశారు. ప్రస్తుతం తుర్కయంజాల్ పరిధిలో ప్లాట్ల ధరలు ఆకాశాన్ని అంటడంతో గతంలో రియల్ ఎస్టేట్ కంపెనీలలో సూపర్వైజర్ గా పనిచేసి, ప్రస్తుతం కోట్లకు పడగలెత్తిన ఒక దళారి 1992 లో చేసిన వెంచర్ లో ఇంకా ఇంటి నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా ఉన్న ప్లాట్లపై కన్నేశాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఓ మంత్రి సోదరుడి పేరిట జిపిఏ తోనే ఇంకా ఆ ప్లాట్లు ఉన్నాయని గ్రహించి, అతడికి ప్లాట్ కు పది లక్షల చొప్పున చెల్లిస్తామని చెప్పి ఒప్పందాన్ని కుదుర్చుకొని, ఒక డ్యాకుమెంట్ రైటర్ సహాయంతో సబ్ రిజిస్ట్రార్ ను మేనేజ్ చేశాడు. తొలుత ఒక ప్లాటు, ఆ తర్వాత మరో ఐదు ప్లాట్లను ఫోర్జరీ పత్రాలను సృష్టించి, ఇతరుల పేరిట సదరు దళారి రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ విషయాన్ని బాధితులు ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, చివరకు సదరు మాజీ మంత్రి సోదరుడు ఫోర్జరీ పత్రాలు సృష్టించింది తానే నని, డబుల్ రిజిస్ట్రేషన్ కింద తనపై క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలుసుకుని , వెంటనే ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేసిన ఐదు ప్లాట్లు రద్దు చేస్తున్నట్లుగా సబ్ రిజిస్ట్రార్ కు తెలియజేశాడు. సబ్ రిజిస్ట్రార్ సైతం తనకు అందాల్సిన లంచం సొమ్ము ముందే అందడంతో, వెంటనే ఆయా ప్లాట్ల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తున్నట్లుగా పేర్కొన్నాడు. అయితే, ఇదే వెంచర్లో ఏప్రిల్ నెలలో ఫోర్జరీ డ్యాక్ మెంట్ల ద్వారా సదరు మాజీ మంత్రి సోదరుడు, రియల్ ఎస్టేట్ దళారి కలిసి రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్ రిజిస్ట్రేషన్

ఇప్పటికీ రద్దు కాకపోవడంతో, సబ్ రిజిస్టార్ అడ్డంగా దొరికిపోయాడు. ఈసీ లో ఇతరుల పేరు రాలేదు కాబట్టే తాను రిజిస్ట్రేషన్ చేశానని చెప్పుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ తిరిగి తానే ఐదు ప్లాట్ ల రిజిస్ట్రేషన్ లను రద్దు చేశానని పేర్కొనడం , అతడి ద్వంద వైఖరిని స్పష్టం చేస్తోంది . తొమ్మిది మంది యజమానులు గతంలో ఓ మాజీ మంత్రి సోదరుడికి జిపిఏ చేసినప్పటికీ ఇప్పుడు వారిలో ఎంతమంది బ్రతికున్నారో కూడా విచారించకుండా సబ్ రిజిస్టార్ ఆగమేగాల మీద ఆరు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి అన్నది ఇట్టే అర్థం అవుతుంది. ఒక్కొక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం స్థానికంగా ఉండే ఒక డ్యాకుమెంట్ రైటర్ సహాయంతో ఐదు లక్షల రూపాయల లంచం ముట్ట చెప్పినట్లుగా ఓ వ్యక్తి బాహాటంగానే చెబుతున్నారు. ఈ విషయాన్ని సబ్ రిజిస్టార్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ, తాను నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్లు చేసినట్లుగా చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయడం, ఒకవేళ ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా మహా అయితే తనకు ఒక మెమో ఇస్తారని అంతకంటే జరిగేదేముందంటూ నిర్లక్ష్యంగా సమాధానం సదరు సబ్ రిజిస్ట్రార్ పేర్కొనడం పరిశీలిస్తే, తనకు అక్రమాలు చేయడం కొత్తేమీ కాదన్నట్లు స్పష్టమవుతుంది . ఒకవేళ జిపిఏ చేసిన వ్యక్తులు చనిపోతే, ఆ జీపీఏ చెల్లదని సబ్ రిజిస్టార్ కు తెలియదా? అని ప్లాట్ల నిజమైన యజమానులు ప్రశ్నిస్తున్నారు. జిపిఏ హోల్డర్ తో కలిసి ఫ్లాట్ల యజమానుల నోట్లో మన్ను కొట్టాలని ప్రయత్నిస్తున్న భూమాఫియా కు అండగా నిలుస్తున్న సబ్ రిజిస్టార్ పై ఏసీబీతోపాటు, విజిలెన్స్ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా మొద్దు నిద్రలో ఉన్నారా అంటూ ప్లాట్ల యజమానులు ప్రశ్నిస్తున్నారు. ఇదే సబ్ రిజిస్టార్ గతంలో ఒక వెంచర్లో కోర్టు నిషేధిత ఉత్తర్వులు ఉన్నప్పటికీ నిబంధనలలోసుగులు అడ్డంగా పెట్టుకుని ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేసి లక్షల రూపాయలు దండుకున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి నిబంధనలుసుకులను తనకు ఆసరాగా మలుచుకుని ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేస్తూ కోట్లకు పడగలెత్తి, తనను ఎవరు ఏమి చేయలేరని విర్రవీగుతున్న సబ్ రిజిస్టార్ పై డిస్ట్రిక్ట్ రిజిస్టార్ తక్షణమే విచారణకు ఆదేశించి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# జూన్ 2028 నాటికి ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు.

# బండి సంజయ్‌కు ప్రమోషన్!

(మొదటి పేజీ తరువాయి)

సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇటీవల జరిగిన పరిణామాలతో బండి సంజయ్ ను పార్టీ పక్కన పెట్టినట్లు ప్రచారం నడిచింది. ఆయన కుమారుడి వ్యవహారంతో బండి సంజయ్ దూకుడుకు బ్రేక్ పడినట్లు పొలిటికల్ వర్గాల్లో టాక్ నడిచింది. కానీ దానిని తెరదించుతూ బండి సంజయ్ కు జాతీయ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు కేంద్ర మంత్రిగా కొనసాగిస్తూనే.. జాతీయ కార్యవర్గంలో చాలా పెద్ద పదవి అప్పగించనున్నట్లు సమాచారం.

**మంత్రిగా కొనసాగింపు..**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సంబంధించి షెడ్యూల్ వెల్లడయింది. అంతకుముందే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతో పాటు బిజెపి సంస్థాగత నిర్మాణం పై ఆ పార్టీ హై కమాండ్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నియమితులైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జాతీయ కార్యవర్గాన్ని సైతం ప్రకటిస్తారని.. తెలంగాణ నుంచి ముఖ్య నేతలను తీసుకుంటారని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అందులో భాగంగానే బండి సంజయ్ కు కీలకమైన పదవి అని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

**ఇటీవల పరిణామాలతో..**

ఇటీవల జరిగిన పరిణామాలతో బండి సంజయ్ కు ఉద్వాసన తప్పదు అని ప్రచారం జరిగింది. ఆయన కుమారుడిపై లైంగిక వేధింపుల కేసు నమోదయింది. ఫోక్సో చట్టం కింద పోలీసులు అరెస్టు చేశారు కూడా. ఈ పరిస్థితుల్లో బండి సంజయ్ ప్రాధాన్యత బిజెపిలో తగ్గిందన్న టాక్ వినిపించింది. ప్రధానంగా నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన సమయంలోనే ఈ ఘటన వెలుగు చూసింది. దీంతో బండి సంజయ్ ఆ పర్యటనలో లేకుండా పోయారు. అటు తరువాత బిజెపి కార్యక్రమాలకు కూడా కొన్ని విధాలుగా దూరమయ్యారు. ఇక బండి సంజయ్ పని అయిపోయిందన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో వినిపించింది. ఒకానొక దశలో గ్రేటర్ ఎన్నికల్లో బండి సంజయ్ ను పక్కన పెడతారని కూడా టాక్ నడిచింది. కానీ తెలంగాణలో బిజెపికి ఆదరణ పెరగడానికి ప్రధాన కారణం బండి సంజయ్ అని హై కమాండ్ కు తెలుసు. అందుకే ఇప్పుడు కేంద్రమంత్రి పదవితో పాటు పార్టీలో కీలక స్థానాన్ని కట్టబెడతారని ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

# టీవీ ఛానళ్ల రేటింగ్స్ నిలిపివేత!

కొన్ని రకాల టెలివిజన్ ఛానళ్ల రేటింగ్స్, ర్యాంకింగ్స్ విధానాన్ని తక్షణమే నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలోని తీవ్ర వివాదాల నేపథ్యంలో.. కేవలం న్యూస్ ఛానల్ రేటింగ్స్ ను నిలిపివేసిన కేంద్రం.. ఇప్పుడు తాజాగా జనరల్ ఎంటర్టైన్మెంట్, సినిమా, స్పోర్ట్స్ తో సహా అన్ని రకాల ఎంటర్టైన్మెంట్ ఛానళ్ల వీక్షక రేటింగ్స్ ప్రకటనను కూడా.. పూర్తిగా నిలిపివేస్తూ ఈ కఠిన నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుక ఛానళ్లు అనుసరిస్తున్న అనుచిత, అక్రమ పద్ధతులు ప్రధాన కారణంగా తెలుస్తోంది.:

**ఆ కారణంతోనే..**

బ్రాడ్ కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్ లెక్కిస్తున్న ప్రస్తుత బార్-ఓ- మీటర్ల వ్యవస్థను కొన్ని పెద్ద నెట్వర్క్ లు మేనేజ్ చేస్తున్నాయని.. తప్పుడు పద్ధతుల్లో రేటింగ్స్ పెంచుకొని ప్రకటన దారులను మోసం చేస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. కేవలం రేటింగ్స్ రేసులో ముందంజలో ఉండడం కోసమే ఛానళ్లు కంటెంట్ నాణ్యతను దిగజారుస్తున్నాయని.. సమాజంపై ఇది తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఈ టి ఆర్ పి రేటింగ్ విధానం స్థానంలో సంపూర్ణ పారదర్శకతతో కూడిన సరికొత్త ప్రత్యామ్నాయ వ్యవస్థను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను సాంకేతిక నిపుణులు, ఐటీ రంగ నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

**ప్రత్యామ్నాయం కోసం..:** టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా సూచనల ప్రకారం డిజిటల్ సెట్ టాప్ బాక్స్ ల ద్వారా వచ్చే డేటాను రియల్ టైం లో పారదర్శకంగా క్రోడీకరించే కొత్త విధానాన్ని ఈ ప్రత్యామ్నాయ వ్యవస్థ కోసం పరిశీలిస్తున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో టెలివిజన్ ఇండస్ట్రీ, ముఖ్యంగా అడ్వర్టైజింగ్ రంగం ఒక్కసారిగా షాక్ కు గురైంది. ఎందుకంటే ఏటా వేలకోట్ల రూపాయల ప్రకటనల వ్యాపారం పూర్తిగా ఈ రేటింగ్స్ ఆధారంగానే జరుగుతుంది. కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చేవరకు రేటింగ్స్ నిలిపివేయడం వల్ల ఛానల్ల ఆదాయంపై ప్రభావం చూపే అవకాశం ఉంది.